A1TV NEWS

APTEL 2023/16425

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 159 ఆదివారం 07 జనవరి 2024 పేజీలు 4. వేల :4 /

**విలేకరులు కావలెను**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

## చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరిన వైసీపీ నేతలు.



ఆంధ్ర ప్రగతి కందుకూరు, జనవరి 06:

కందుకూరు నియోజకవర్గానికి చెందిన పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు టీడీపీ అధినేత చంద్రబాబు సమక్షంలో శనివారం పార్టీలో చేరారు.నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కనిగిరి వెళ్లిన వీరంతా వైసీపీని వీడి తెలుగుదేశంలో చేరేందుకు సంసిద్ధత వ్యక్తం చేయగా వారందరికీ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ఉలవపాడు మండలం కృష్ణాపురం సర్పంచి మందాడి సుశీలమ్మ, వైసీపీ నాయకులు మందాడి హనుమంతరావు, మందాడి వెంకటేష్, మహేష్, వినోద్‌కుమార్, దేవండ్ల వెంకయ్య, వెంకటేశ్వర్లు, బందారు లక్ష్మయ్య, తిరుపతి వెంకయ్య, బొజ్జ చంద్ర, యనమల బాలయ్య, చల్లా వెంకటయ్య, కొల్లి గంగరాజు, ఉలవపాడుకు చెందిన దాసరి వెంకటరావు, పాలకీర్తి శ్రీనివాసులు, మద్దసాని నవీన్‌కృష్ణ యాదవ్, రావినూతల రాజా, గొత్తుల శ్రీనివాసులు, జి. ఏడుకొండలు, గుడ్లూరు మండలం చేవూరుకి చెందిన ఉప్పు వెంకటేష్, నక్కల వినోద్, దారకానిపాడుకు చెందిన చల్లా రత్తయ్య, కందుకూరు మండలం కోవూరుకి చెందిన కోవూరు శ్రీరాములు తదితరులు పార్టీలో చేరారు.

## అంగన్వాడీలపై ఎస్మా అస్త్రం.



ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 06: ఏపీ అంగన్వాడీలకు బిగ్ షాక్ తగిలింది. ఏపీ అంగన్వాడీలపై ఎస్మా ప్రయోగిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అంగన్వాడీల సమ్మెను నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది జగన్ సర్కార్.అంగన్వాడీలను అత్యవసర సర్వీసుల కిందకు తీసుకువస్తూ జీవో నెంబరు 2 జారీ చేసింఇఆరు నెలల పాటు సమ్మెలు, నిరసనలు చేయటం నిషేధమని పేర్కొంటూ ఉత్తర్వులు ఇష్యూ చేసింది. అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లకు సమ్మె చేసిన కాలానికి వేతనంలో కోత విధించింది ఏపీ ప్రభుత్వం. అటు అంగన్వాడీ వర్కర్లకు గత నెల వేతనంగా రూ.8050ని మాత్రమే జమ చేసింది ఏపీ ప్రభుత్వం. గత కొద్ది రోజులుగా అంగన్వాడీలతో పలు దఫాలుగా చర్చలు జరిపిన ప్రభుత్వం%ొా%.పలు డిమాండ్ల పై సానుకూలంగా స్పందించింది. జీతాల పెంపు, గ్రాట్యుటీ పై పెట్టుబడుతూ సమ్మె కొనసాగిస్తున్నారు అంగన్వాడీలు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఏపీ అంగన్వాడీలపై ఎస్మా ప్రయోగిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

## 2000 రూపాయల నోట్లు పై ఆర్బీఐ కీలక ప్రకటన.




ఆంధ్ర ప్రగతి న్యూఢిల్లీ జనవరి 06:
2000 రూపాయల నోట్లు ప్రతీ గ్రామంలో వున్న పోస్ట్ ఆఫీస్ ల ద్వారా మార్చుకోవచ్చు అని ఆర్బీఐ ప్రకటించింది.
ఈ నోట్లు మార్పిడి కోసం మరియు డిపాజిట్ కోసం ప్రజలు తమ కార్యాలయాల వద్ద బారులు తీరడంతో ఆర్బీఐ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.ఆన్లైన్ లో లభించే అప్లికేషన్ నింపి పోస్ట్ ఆఫీస్ కు అందజేసి వారి ద్వారా ఆర్బీఐ యొక్క19 ఇష్యూ కార్యాలయాలకు తమ దగ్గర వున్న 2000 రూపాయల నోట్లు చేర్చాలని తెలిపింది.

## వైసీపీలో వరుసగా పడుతున్న వికెట్లు..!

ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 06: ఏపీ అధికార పార్టీ వైస్సార్సీపీ కి వరుస షాకులు తగులుతూనే ఉన్నాయి. మరో మూడు నెలల్లో ఎన్నికల రాబోతున్న సమయంలో వైసీపీ పార్టీ నేతలు పెద్ద ఎత్తున బయటకు వస్తున్నారు.గత ఎన్నికల్లో విజయం సాధించిన వైస్సార్సీపీ..ఈ ఎన్నికల్లో కూడా 175 కు 175 సాదించాలని సలహాలు చేస్తుంది. ఈ క్రమంలో పార్టీలో కీలక మార్పులు చేస్తూ సెట్టింగ్ ఎమ్మెల్యేలకు అధినేత జగన్ షాక్ ఇస్తున్నారు. ముఖ్యంగా నియోజకవర్గాలలో సదరు ఎమ్మెల్యేలకు ప్రజల్లో ఉన్న వ్యతిరేకత దృష్ట్యా.. వారికి ఈసారి టికెట్స్ కేటాయించడం లేదు. వారి స్థానాలలో కొత్త వారికీ టికెట్ ఇస్తున్నట్లు తెలుపుతూ.. ఇదే విషయాన్ని సదరు నేతలకు చెబుతూ ఉండడంతో వారంతా వరుసగా వైఎస్సార్సీపీకి రాజీనామా చేస్తూ ఇతర పార్టీలలో జాయిన్ అవుతున్నారు. ఇప్పటికే పలువురు నేతలు రాజీనామాలు చేసి జనసేన, టిడిపి పార్టీలలో చేరగా..మరికొంతమంది వీరి బాటలోనే నడవబోతున్నారు.
తాజాగా మరో వికెట్ వైసీపీ కోల్పోయింది. ఉమ్మడి అనంతపురం జిల్లా రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి వైసీపీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా జగన్ పై విమర్శలు గుప్పించారు. జగన్ గుడ్డిగా నమ్మించి గొంతు కోశారని ఆరోపించారు. సర్వేల పేరుతో తనకు టికెట్ లేకుండా చేశారని మీడియా ముందు వాపోయాడు. జగన్ కోసం కాంగ్రెస్ పార్టీని, మంత్రి పదవిని వదులుకొని వైసీపీలో చేరానని గతంలో మంత్రి పదవి ఇస్తానని ఇవ్వకుండా చేశారని ఇప్పుడు సర్వే పేరుతో నాకు టికెట్ లేదని చెప్పడం ఎంతవరకు న్యాయం అని ఆగ్రహం వ్యక్తం చేసాడు. జగన్ టికెట్ ఇవ్వకపోయినా టికెట్ ఇచ్చే పార్టీలలో చేరుతానని.. లేదంటే స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగుతారని రామచంద్రారెడ్డి ప్రకటించారు. రాయదుర్గం నుంచి ఎవరికి టికెట్ ఇస్తారనేది ప్రస్తుతానికి సస్పెన్స్ లో ఉంది. అయితే బయట ప్రచారం బట్టి గతంలో ఎమ్మెల్సీగా గెలిచిన మెట్టు గోవిందరెడ్డికి ఈసారి రాయదుర్గం టికెట్ ఇస్తారనే ప్రచారం జరుగుతుంది మరి ఎవరికి ఇస్తారు చూడాలి.



## ఏపీ బీజేపీ పొత్తులపై మా అభిప్రాయాలను అధిష్ఠానానికి వివరిస్తాం

- ఏపీ బీజేపీ చీఫ్ పురందేశ్వరి.



ఆంధ్ర ప్రగతి విజయవాడ జనవరి 06:
రానున్న సార్వత్రిక ఎన్నికలపై ఏపీ భాజపా నేతల కసరత్తు కొనసాగుతోంది. ఇందులో భాగంగా విజయవాడలోని పార్టీ కార్యాలయంలో రెండో రోజు పదాధికారులు, ముఖ్యనేతల సమావేశం జరిగింది. పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, జాతీయ కార్యదర్శి సత్యకుమార్, మరికొందరు ముఖ్య నేతలు సమావేశంలో పాల్గొన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో పొత్తులు, ఇతర అంశాలపై నేతల అభిప్రాయాలు తీసుకున్నారు. సమావేశం ముగిసిన తర్వాత పురందేశ్వరి మీడియాతో మాట్లాడారు. "జనసేన మా మిత్రపక్షమే. షర్మిల ఏ పార్టీలో చేరితే మాకెందుకు? మా పార్టీ బలోపేతం కోసం మేం పనిచేస్తాం. పొత్తులతో పాటు పార్టీ బలోపేతంపై చర్చించాం. పొత్తులపై మా అభిప్రాయాలను అధిష్ఠానానికి వివరిస్తాం. అంతిమ నిర్ణయం అధిష్ఠానానిదే" అని స్పష్టం చేశారు. 3

## టిడిపి కంచుకోటలో వైసీపీ వ్యూహం ఫలిస్తుందా.!

ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 06:
ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో టీడీపీ కి కంచుకోటగా రాజమండ్రి రూరల్ నియోజకవర్గానికి పేరుంది. 2008 తరువాత అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన తరువాత ఏర్పడిన రాజమండ్రి రూరల్ నియోజకవర్గంలో వరుసగా తెలుగుదేశం పార్టీ విజయకేతనం ఎగురవేస్తోంది.ప్రస్తుతం ఈ నియోజకవర్గం టీడీపీ సీనియర్ నేత, సీనియర్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అడ్డాగా పిలుస్తుంటారు. ఈ నియోజకవర్గం ఏర్పాడ్డాక టీడీపీకే ఇక్కడి ప్రజలు పట్టం కట్టారు.
2009 అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర మంతా వైఎస్ రాజశేఖరెడ్డి ప్రభావం ఉన్నా ఇక్కడ మాత్రం తెలుగుదేశం పార్టీ జెండానే రెపరెపలాడింది. చందన రమేష్ టీడీపీ తరపున ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ తరువాత 2014 ఎన్నికల్లో గోరంట్ల బుచ్చయ్య చౌదరి టీడీపీ నుంచి గెలుపొందారు. 2019లో రాష్ట్ర మంతా వైసీపీ గాలి వీచినా రామండ్రి రూరల్ నియోజవర్గం మాత్రం టీడీపీ నెగ్గింది. టీడీపీ ఆవిర్భావం నుంచి పార్టీలోనే ఉన్న గోరంట్ల బుచ్చయ్యచౌదరి ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన నేతగా తన అనుభవంతో రాజమండ్రి రూరల్ స్థానాన్ని టీడీపీ కంచుకోటగా చేశారు. 2009లో ఏర్పడ్డ రాజమండ్రి రూరల్ నియోజకవర్గంలో వరుస విజయాలతో టీడీపీ కంచుకోటగా ఉన్న రాజమండ్రి రూరల్ 2024 ఎన్నికల్లో కూడా విజయం తథ్యమనే పరిస్థితులు కనిపిస్తున్నాయి. 2.70 లక్షలపైచిలుకు ఓటర్లు ఉన్న ఈనియోజకవర్గంలో గోరంట్లను ఢీకొట్టే నేత లేకనే వైసీపీ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకుందన్న చర్చ జరుగుతోంది.
ఇటీవల వైసీపీ ప్రకటించిన నియోజకవర్గ ఇంచార్జ్ జాబితాలో అనూహ్యంగా రాజమండ్రి రూరల్ నియోజకవర్గానికి మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణను నియమించడం వెనుక టీడీపీ కంచుకోటను సామాజిక సమీకరణాల ద్వారా బద్దలు కొట్టాలన్న టార్గెట్తో నియమించినట్లు తెలుస్తోంది.
రాజమండ్రి నియోజకవర్గంలో ఎక్కువ ఓటర్లు కాపు, బీసీ శెట్టిబలిజ ఓటర్లే కీలకం కాగా ఈనియోజకవర్గంలో శెట్టిబలిజ సామాజిక వర్గానికి చెందిన మంత్రి వేణుగోపాలకృష్ణను నియమించడం ద్వారా టార్గెట్కు రీచ్ అవ్వవచ్చన్నది వైసీపీ అంచనాగా తెలుస్తోంది.. అయితే టీడీపీ మాత్రం ఈసారికూడా గోరంట్ల బుచ్చయ్య చౌదరినే బరిలో దింపేందుకు మొగ్గుచూపనుంది. లేదా ఆయన కుమారుడిని రంగంలోకి దింపే అవకాశాలున్నాయన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే మూడుసార్లు గెలిచి హ్యాట్రిక్ విజయాన్ని అందుకున్న టీడీపీ నాలుగోసారి కూడా విజయకేతనాన్ని ఎగురవేసేందుకు ప్రయత్నిస్తోందట.
మూడు సార్లు గెలిచి హ్యాట్రిక్ విజయాన్ని సొంతం చేసుకున్న టీడీపీకు 2009లో మినహా సంపూర్ణ మెజారిటీనే ఇచ్చారు ఇక్కడి ఓటర్లు.. 2009లో ముక్కోణపు పోటీలో టీడీపీ, కాంగ్రెస్, ప్రజారాజ్యం తలపడ్డాయి.. టీడీపీ తరపున వస్త్ర వ్యాపారి చందన రమేష్, కాంగ్రెస్ పార్టీ తరనున జక్కంపూడి విజయలక్ష్మి, పీఆర్పీ తరపున రవణం స్వామినాయుడు తలపడ్డారు. 32.39 శాతం ఓట్లు సాధించిన టీడీపీ పీఆర్పీ అభ్యర్థిపై 1,547 ఓట్లు మెజార్టీతో చందన రమేష్ గెలుపొందారు.
2014లో టీడీపీ నుంచి గోరంట్ల బుచ్చయ్య చౌదరి, వైసీపీ నుంచి ఆకుల వీర్రాజులు పోటీ పడ్డారు. టీడీపీ 52.22 శాతం ఓట్లు సాధించి వైసీపీ అభ్యర్థిపై 18,058 ఓట్లు మెజార్టీతో విజయం సాధించింది. 2019లో టీడీపీ నుంచి గోరంట్ల బుచ్చయ్య చౌదరి, వైసీపీ నుంచి ఆకుల వీర్రాజు, జనసేన నుంచి కందుల దుర్గేష్లు బరిలో నిలబడ్డారు. 74,166 ఓట్లు సాధించిన గోరంట్ల బుచ్చయ్య చౌదరి వైసీపీ అభ్యర్థి ఆకుల వీర్రాజు పై 10,404 ఓట్లు మెజారిటీ సాధించి గెలుపొందావిజయకేతనం



# పటిష్ట నిఘాకు చర్యలు తీసుకోండి.

### -జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 06:
లివచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లను ప్రభావితం చేసే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్ట నిఘాకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ ఛాంబర్ లో సరిహద్దు ప్రాంతాల్లో నిఘా కేంద్రాల ఏర్పాటుపై జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డితో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ త్వరలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్లను ప్రభావితం చేసే మద్యం, నగదు ఇతర గిఫ్ట పంపిణీ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్ట నిఘా ఉంచేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం, డబ్బు వంటి వాటి అక్రమ రవాణాకు పాల్పడే వారిపై గట్టి నిఘా పెట్టి అడ్డుకట్ట వేసేందుకు సరిహద్దు ప్రాంతాల్లో చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఎన్నికల దృష్ట్యా జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో పటిష్ట నిఘా కేంద్రాలు ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించేందుకు బృందాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ బృందాల్లో పోలీసు, రెవెన్యూ, ఇన్కమ్ టాక్స్, కమర్షియల్ టాక్స్, బ్యాంక్ అధికారులు, ఎక్సైజ్, అటవీశాఖల అధికారులు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.
ఈ బృందాలు 24 గంటలూ సరిహద్దు ప్రాంతాల్లో నిరంతర నిఘా ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు..



ముఖ్యంగా పోలీస్, రెవెన్యూ, ఎక్సైజ్ అధికారులు అనుమానిత వ్యక్తులు, వాహనాలను క్షుణంగా పరిశీలించాలని.. ఎటువంటి అక్రమ రవాణా చర్యలకు పాల్పడినట్లు అనుమానం వస్తే సంబంధిత వ్యక్తులను విచారించి, అక్రమ రవాణాకు పాల్పడుతున్నట్లు నిర్ధారణ అయితే తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్, ఎస్పీలు ఆదేశించారు.



# అంగన్వాడీలకు మాజీ ఎమ్మెల్యే బుడ్డా సంఘీభావం.

ఆంధ్ర ప్రగతి మహానంది జనవరి 06:
మహానందిలో తహశీల్దార్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి కార్యకర్తలు 26 రోజు నిరవధిక సమ్మె చేపట్టారు. శనివారం శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అంగన్వాడీ కార్యకర్తలకు మద్దతు తెలిపి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నాడు తెలుగుదేశం హయాంలో అంగన్వాడీలకు వేతనాలు పెంచడం జరిగిందని గుర్తు చేశారు. సీఎం ఇచ్చిన హామీలను మర్చిపోయి, వారి సమస్యలను గాలికొదిలేశారని, రాబోయేది తెదేపా ప్రభుత్వమేనని, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యలన్నీ పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త బన్నూరి రామలింగారెడ్డి, మహానంది మాజీ దేవస్థానం చైర్మన్ పాణ్యం ప్రసాదరావు, మండల అధ్యక్షుడు ఉల్లి మధు, చంద్రమౌళీశ్వర్ రెడ్డి, సర్పంచ్ అస్లాం భాష, గాజులపల్లె మహేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల రాజకీయాల్లోకి ఆర్య వైశ్య యువకుడు గోళ్ల రాజేష్.

-సంజీవనగర్ శ్రీ కోదండ రామాలయం లో పూజలు.
-ప్రముఖుల మద్దతు కోరుతున్న రాజేష్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 06:
నంద్యాల రాజకీయాల్లోకి ఆర్య వైశ్య యువకుడు గోళ్ల రాజేష్( రాజేంద్ర ప్రసాద్) అడుగుపెట్టారు. నంద్యాలకు చేరుకున్న రాజేష్ సంజీవ నగర్ లోని శ్రీ కోదండ రామాలయం లో పూజలు నిర్వహించారు. రాజకీయాల్లోకి అడుగుపెట్టడం తో కుల మతాలకు అతీతంగా పట్టణంలోని పెద్దల ను కలుస్తూ రాజకీయంగా అండదండలు కావాలని కోరుతున్నారు. నంద్యాలలో గత 25 ఏళ్ల నుంచి ఇతర సామాజిక వర్గాలకు చెందిన నేతలే పోటీలో వుంటున్నారు. ఓట్ల పరంగా మూడవ స్థానంలో ఆర్య వైశ్యులు ఉన్నా రాజకీయంలో వెనకపడ్డారు. పట్టణంలో గౌరవ కుటుంభానికి చెందిన యువకుడు కావడంతో అన్ని వర్గాలతో పరిచయాలు వుండడంతో రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. అన్ని వర్గాలతో కలసి ముందుకు వెళతానని పేర్కొన్నారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరినీ కలిసిన అభిరుచి మదు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 06:
ప్రజల్లోకి చొచ్చుకొని పోయి కేంద్ర పథకాలు ప్రజలకు వివరిస్తామని నంద్యాల బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మదు పేర్కొన్నారు. నంద్యాల బీజేపీఅసెంబ్లీ కన్వీనర్ ప్రకటించడంతో బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి నీ గౌరవపూ ర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నానని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొత్తులో భాగంగా రాష్ట్రంలో బీజేపీ కి అయిదు సీట్లు దక్కవచ్చనే ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర అధ్యక్షురాలు ఆదేశం మేరకు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రజల్లోకి చొచ్చుకొని పోయి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు వివరించాలని పేర్కొన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో బీజేపీ కార్యకర్తలతో కలిసి కేంద్ర పథకాల కరపత్రాలను ప్రజలకు అందించాలని అన్నారు. బీజేపీ కార్యకర్తలు ఎక్కడ ఉన్నా పాత, కొత్తవారితో కలుపుకొని పోయి ప్రచారాలు ముమ్మరం చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పెద్దల సలహాలు సూచనలు పాటిస్తూ కలిసి కట్టుగా పార్టీ విజయానికి కృషి చేయాలని పేర్కొన్నారు. నేటి నుంచి ప్రచారాలకు స్వీకారం చుడుతామని, బీజేపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రచారాలకు రావాలని పిలుపునిచ్చారు.

## అంగన్వాడీలపై రాష్ట్ర ప్రభుత్వం యస్మాప్రయోగించడం దుర్మార్గమైన చర్య.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 06:
రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు గత 26 రోజులుగా తమ న్యాయమైన డిమాండ్ల సాధన కొరకు ప్రజాస్వామ్య పద్ధతిలో ఆందోళన చేస్తున్న విషయం విధితమే రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల వేతనాలు సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కనీస వేతనం 26,000 వేల రూపాయలు చెల్లించాలని అలాగే రిటైర్మెంట్ తర్వాత 5 లక్షల రూపాయలు గ్రాటిటీ ఇవ్వాలని తదితర న్యాయ సమ్మతమైన డిమాండ్ల కొరకు ఆందోళన చేస్తున్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలను అత్యవసర సర్వీసుల కిందకు తెస్తూ జీవో నెంబర్2 ను విడుదల చేయడం దుర్మార్గమైన చర్యని భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు ఉమ్మడి జిల్లా సహాయ కార్యదర్శి ఎం శంకర్, జిల్లా కోశాధికారి చౌడప్ప, పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు రఫీ , పొద్దున జిల్లా ఉపాధ్యక్షులు ఆనంద్ ప్రభుత్వ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రజాస్వామ్య విలువలను పౌరుల హక్కులను కాలరాస్తూ రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను ఉల్లంఘిస్తూ నియంతల వ్యవహరిస్తున్నాడని దీనిని అన్ని కార్మిక సంఘాలు రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు మేధావులు రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఖండించాలని అంగన్వాడీలకు అందరూ మద్దతు ఇవ్వాలని కోరారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నియంతృత్వ పోకడలను ఇకనైనా మానుకోవాలని లేనిచో భవిష్యత్తులో జరగబోయే ఎన్నికలలో వైసీపీ ప్రభుత్వానికి రాజకీయ సమాధి కడతారని హెచ్చరించారు.



## బ్యాడ్మింటన్ ప్లేయర్ చేతన్ ఆనంద్‌కు ఘన స్వాగతం పలికిన వంశీధర్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 06:
ప్రముఖ బ్యాడ్మింటన్ ప్లేయర్ చేతన్ ఆనంద్ కు ఘనంగా స్వాగతం పలికిన రాష్ట్ర బ్యాడ్మింటన్ సంఘం ఉపాధ్యక్షులు కె.వంశీధర్ నంది అకాడమీ కోచ్ నాగార్జున మరియు క్రీడాకారులునంద్యాలలో ఒక ప్రైవేట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు చేతన్ ఆనంద్, ఇతను బ్యాడ్మింటన్ క్రీడలో అర్జున అవార్డు, నాలుగు సార్లు జాతీయ, ఏషియన్ చాంపియన్ మరియు కామన్వెల్త్ గేమ్స్ లో భారతదేశానికి పథకాలు సాధించి దేశానికి ఎనలేని కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చారు. ఈయన ప్రతిభకు గుర్తింపుగా భారతదేశం అర్జున అవార్డుతో సత్కరించారు. వీరి స్ఫూర్తి వలన భారత దేశంలో బ్యాడ్మింటన్ క్రీడా చాలా ప్రాచుర్యంలోకి వచ్చింది. ఇప్పుడున్న క్రీడాకారులు వీరి స్ఫూర్తి వలన దేశానికి పేరు ప్రఖ్యాతలు సంపాదించడం జరుగుతుంది. చేతన్ ఆనంద్ నంద్యాలకు వచ్చిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బ్యాడ్మింటన్ సంఘం ఉపాధ్యక్షులు మరియు నంది పైప్స్ బ్యాడ్మింటన్ అకాడమీ కోచ్ మరియు క్రీడాకారులు చిరు సత్కారం చేశారు. ఈ సందర్భంగా చేతన్ ఆనంద్ క్రీడాకారులను ఉద్దేశించి, మాట్లాడుతూ నంది పైప్స్ బ్యాడ్మింటన్ అకాడమీకి భారతదేశంలోని ఒక మంచి గుర్తింపు కలిగి ఉంది. ఎందరో జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులు తయారు కావడం జరిగిందని, అదే స్ఫూర్తినీ కొనసాగించాలని నంద్యాలకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బ్యాడ్మింటన్ సంఘం ఉపాధ్యక్షులు వంశీధర్, నంది పైప్స్ బ్యాడ్మింటన్ అకాడమీ కోచ్ నాగర్జున మరియు క్రీడాకారులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## 4వ రోజుకు చేరిన మున్సిపల్ పారిశుద్ధ కాంట్రాక్ట్ కార్మికుల రిలే దీక్షలు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 06:
రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు నిర్వహిస్తున్న సమ్మె 4వ రోజుకు చేరుకోవడం జరిగింది. శనివారం నంద్యాల మున్సిపల్ కార్యాలయం దగ్గర ఉన్న టెంట్లో మున్సిపల్ పారిశుద్ధ కార్మికులు ఆకులు తింటూ నిరసన తెలపడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమానికి ఇండియన్ ముస్లిం లీగ్ పార్టీ నాయకులు మౌలానా అబ్దుల్ సలాం, అర్షద్, అబ్బాస్ లు మద్దతు తెలపడం జరిగిందని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు కె. ప్రసాద్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు డి. శ్రీనివాసులు, భూమని శ్రీనివాసులు, మున్సిపల్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు రంజిత్, ప్రతాప్ లు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు నాలుగు రోజుల నుండి సమ్మె నిర్వహిస్తుంటే కనీసం చీమ కుట్టినట్టు కూడా రాష్ట్ర ప్రభుత్వానికి లేదన్నారు. మున్సిపల్ కార్మికులు భవిష్యత్తులో జీతాలు చాలక ఇలా ఆకులు అలుములు తిని బ్రతికే పరిస్థితి వస్తుందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వము రాష్ట్ర జేఏసీని చర్చలకు పిలిచి సమస్య పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓబులేసు శివరాముడు మస్తానయ్య మద్దయ్య మద్దిలేటి తోపాటు నంద్యాల మున్సిపల్ పారిశుద్ధ్య కాంట్రాక్టు కార్మికులు అందరూ పాల్గొనడం జరిగింది.



## కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలి.



ఆంధ్ర ప్రగతి మహానంది జనవరి 06:
కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ జనార్దన్ శెట్టి తెలిపారు. శనివారం మహానంది మండలం గాజులపల్లె గ్రామ పరిధిలోని ఆంజనేయ పురంలో ప్రధానమంత్రి జన జాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ కార్యక్రమం తహశీల్దార్ జనార్దన్ శెట్టి, ఎంపిడిఓ శివ నాగజ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రధాన మంత్రి జన జాతి అదివాసీ న్యాయ మహా అభియాన్ పథకంతో గిరిజన గ్రామాలకు మౌలిక సదుపాయాలు కల్పించి, సంపూర్ణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గిరిజనులందరికి పక్క ఇళ్ళు, ప్రతి ఇంటికి మంచి నీటి కొళాయి, రహదారుల నిర్మాణమం, విద్యుత్, నాణ్య మైన విద్య, నైపుణ్యం, ఆరోగ్యం, జీవనోపాదులు తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంటి, ఎపివో మనోహర్, హౌసింగ్ ఏఈ వాసుదేవుడు, పంచాయతీ కార్యదర్శులు మహమ్మద్ ఇర్ఫాన్, శ్రీనివాసులు, సచివాలయం సిబ్బంది సుబ్బారాయుడు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీలు నిర్వహించిన పోలిసులు.

ఆంధ్ర ప్రగతి మహానంది జనవరి 06:
మహానంది మండలం గాజులపల్లె గ్రామ పరిధిలోని ఆంజనేయపురం చెక్పోస్ట్ వద్ద శనివారం వాహనాల తనిఖీలు నిర్వహించినట్లు మహానంది ఎస్సై నాగేంద్ర ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వాహనాలతో బయటకు వెళ్లేటప్పుడు వాహనానికి సంబంధించిన ధ్రువ పత్రాలు, లైసెన్స్, ఉండాలని మరియు హెల్మెట్, తప్పనిసరిగా ధరించాలని, హెల్మెట్ లేకుంటే ఏదైనా వాహన ప్రమాదాలు జరిగినప్పుడు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని వాహనదారులను హెచ్చరించారు. నాలుగు చక్రాల వాహనాలు నడిపేవారు సీటు బెల్టును తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఏఎస్ఐ రామకృష్ణ, పోలీస్ సిబ్బంది ప్రసాద్, రసూల్, శివానంద్, పాల్గొన్నారు.



## టీ ప్యాలెస్ ను ప్రారంభించిన రామకృష్ణుడు.



ఆంధ్ర ప్రగతి మహానంది జనవరి 06:
మహానంది మండలం గాజులపల్లె మెట్ట రాధా కాంప్లెక్స్ నందు టీ ప్యాలెస్ ను శనివారం గోపవరం సొసైటీ చైర్మన్ వి. రామకృష్ణుడు ప్రారంభించారు. నంద్యాల గిద్దలూరు జాతీయ రహదారి మార్గంలో ప్రయాణించే ప్రయాణికులకు నాణ్యమైన టీ ఇవ్వాల్సిందిగా ఆయన ఈ సందర్భంగా స్టాల్ నిర్వాహకులను కోరారు. రామకృష్ణుడును సాదరంగా ఆహ్వానించారు. అనంతరం టీ ప్యాలెస్ యజమానులు డి. వెంకటస్వామి, పి. మన్సూర్ అలీ ఖాన్ లకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## నంద్యాల అసెంబ్లీ ఎన్నికల బరిలో

# పేదల వైద్యులు డాక్టర్.నౌమాన్.



**-అధిష్టానం ఎంపి,ఎమ్మెల్యే కు అవకాశం కల్పిస్తే పోటీ చేస్తా.**

**-పార్లమెంట్ పరిధిలో పరిచయాలు మెండు.**

**-అన్ని సామాజికవర్గాల్లో మంచి పేరు. -అధిష్టానం చూపు.. నౌమాన్ వైపు.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 06:

పేదల వైద్యులుగా మంచి పేరు సంపాదించుకున్న డాక్టర్ నౌమాన్ రాజకీయాల్లోకి సై అంటున్నారు.అధిష్టానం దృష్టిలో వున్నట్టు తెలుస్తోంది.అధిష్టానం ఎంపి,ఎమ్మెల్యే గా అవకాశం కల్పిస్తే పోటీ చేయడానికి సిద్ధం అంటున్నారు.పార్లమెంట్ పరిధిలో అన్ని సామాజిక వర్గాల్లో మంచి పేరు ఉన్న నాయకుడు.రాష్ట్రంలో తెలుగుదేశం,వైసిపి పార్టీలు నంద్యాల లో మైనార్టీల వైపే మొగ్గ చూపుతున్నారు.రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పార్టీలు నంద్యాల లో అభ్యర్థులు ఎవరా అన్న టెన్షన్ వాతావరణాన్ని కల్పిస్తున్నారు.ప్రస్తుతం నంద్యాల తెలుగుదేశం నుంచి మాజీ మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్ ను ఎమ్మెల్యే అభ్యర్టీగా పోటీలో పెట్టడానికి సిద్దమైంది.మరో వైపు వైసిపి అధిష్టానం ఆలోచనలో పడింది.నంద్యాల పార్లమెంట్ పరిధిలో అధిక శాతం మైనార్టీలు ఉన్న విషయాన్ని గుర్తించింది.ఈ నేపథ్యంలోనే వైసిపి పార్లమెంట్ అభ్యార్టీగా మైనార్టీల కు అవకాశం కల్పించాలని భావిస్తోంది.అధిష్టానం ఆలోచనలకు తగ్గట్టుగా ఎందరో మైనార్టీలు పోటీ కి సిద్ధం అంటూ బహిర్గతం చేస్తున్నారు.వచ్చే ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా కావడంతో అధిష్టానం ఆచి, తూచి గెలుపు గుర్రాల కె సీటు కేటాయించే దిశలో ఉంది.రాజకీయంగా ఎంతో అనుభవం ఉన్న నౌమాన్ ఎన్నికల్లో పోటీ చేయాలని ప్రజలు,అభిమానులు వత్తిడి చేయడంతో హుందాగా రాజకీయాలు చేయాలని రాజకీయ బరిలోకి దిగేందుకు సిద్ధం అంటున్నారు.వివరాల్లోకి వెళితే డాక్టర్ నౌమాన్ హైదరాబాద్ లో డిహెచ్ఎమ్ ఎస్ పూర్తి చేశారు.నంద్యాలలో పోలూ రు డాక్టర్ కుమారుడుగా మంచి పేరు సంపాదించుకున్నారు.గుర్రాల పేటలో ఆసుపత్రి ఏర్పాటుచేసి పేదలకు 10 రూపాయలు తీసుకుంటూ వైద్యం చేయడం,హస్తవాసి మంచిగా వుండడం,రోగులతో మాటా మంతీ



కలుపుతూ రోగికి ధైర్యం చెప్పడంతో సోగం రోగం ఆయన మాటల్లోనే తగ్గిపోతుందని రోగులు భావించేవారు.ఆయన చదువుకునే రోజుల్లో ఎందరో డబ్బులు లేక వైద్యం చేయించుకోలేనీ సంఘటనలు చూసి చాలించారు.చిన్న తనం నుంచే వైద్యులుగా కావాలని కోరికతో అనుకున్న విధంగా వైద్యులు అయ్యారు. పేదలు వైద్యానికి ఇబ్బందులు పడకుండా తక్కువ ధరకే వైద్యం చేసే వారు.పట్టణంలో పది రూపాయల వైద్యులుగా పేరు గడించారు.రాజకీయాల్లో అడుగుపెట్టాలని కౌన్సిలర్ గా పోటీ చేసి గెలుపొందారు.ప్రజలు బ్రహ్మరథం పట్టారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా 1987 లో పోటీ చేసి గెలుపొంది



మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికయ్యారు.వైద్య వృత్తిలో పేరు సంపాదించుకున్నారో ,రాజకీయంగా పేరు సంపాదించుకోవాలని భీమవరం గ్రామానికి బై పాస్ రోడ్డు నిర్మాణానికి కృషి చేశారు. నడిగడ్డ ప్రాంతంలో మంచినీటికి ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గమనించి పైపు లైన్ సౌకర్యాన్ని కల్పించారు.2004 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నంద్యాల అసెంబ్లీ భరీలో పోటీ చేయాలని అవకాశం లభించినా శిల్పా మోహన్ రెడ్డి రాజకీయాల్లోకి అడుగుపెట్టడం తో ఆయనకు అవకాశం వచ్చేందుకు కృషి చేశారు.అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి తో మంచి సంబంధాలు వుండడంతో 2008 లో నౌమాన్ కు వుమ్మడి ఆంధ్రప్రదేశ్ లోఏపీపీ ఎస్సీ మెంబర్గా అవకాశం కల్పించారు.ఎందరికో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేసిన ఆయనను హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో ఘనంగా సన్మానం చేశారు.వైయస్సార్ మృతి చెందడంతో రాజకీయ పరిణామాల దృశ్య ఏపిపీఎస్సీ ఇంచార్జ్ చైర్మెన్ గా పనిచేశారు.వైయస్సార్ మృతి చెందడంతో ఆయన కుమారుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి పార్టీ స్థాపించడంతో ఆయన వెంట నడిచారు. వైయస్ కుటుంభం పై అభిమానంతో వైయస్ జగన్ మోహన్ రెడ్డి కోసం సర్వీస్ కమిషన్ పదవికి రాజీనామా చేశారు.ఎన్నో అవకాశాలు వచ్చినా వదలుకున్నారు. 2014 లో వైసిపి ఎమ్మెల్యే గా భూమా నాగిరెడ్డి గెలుపొందడం కొద్ది రోజులకే గుండెపోటుతో మృతి చెందారు. 2017 లోఆ స్థానంలో ఉపఎన్నికలు జరగడంతో నంద్యాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని తెలుగుదేశం పార్టీ లో చేరారు.టిడిపి విజయానికి దోహదపడటంతో ఉర్దూ అకాడమీ చైర్మెన్ గా పదవి చేపట్టారు.ఉపఎన్నికల అనంతరం తెలుగుదేశం రాష్ట్ర ఉపాధ్యాయ పదవి వదలుకొని సొంతగూటికి చేరుకున్నారు. వైసిపి లో చేరి శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి విజయానికి కృషిచేశారు. నాటి నుంచి నేటి వరకు రాజకీయ నేతలకు తన వంతు సహకారం అందిస్తూ వచ్చారు.2024 ఎన్నికలు సమీపించడంతో వైసిపి లో ఎంపి,ఎమ్మెల్యే గా అవకాశం వస్తె పోటీ చేయడానికి సిద్ధమయ్యారు.మరో వైపు తమ్ముడు కుమారుడు తమీం 2019 మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్ గా గెలుపొంది,చిన్న వయసులోనే రాజకీయాల్లోకి వచ్చి వార్డులో మంచి పేరు తెచ్చుకున్నారు.రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుంచి కాంగ్రెస్,వైసిపి పార్టీ అభ్యర్థుల విజయానికి కృషిచేస్తు పదవులు వచ్చినా రాకపోయినా పార్టీ నీ నమ్ముకున్న నౌమాన్ కు అధిష్టానం టికెట్టు ఇస్తుందని ఆశిద్దాం.

## ఏపీ బీజేపీ పొత్తులపై మా అభిప్రాయాలను అధిష్ఠానానికి వివరిస్తాం-

**-ఏపీ బీజేపీ చీఫ్ పురందేశ్వరి.**

జాతీయ కార్యదర్శి సత్యకుమార్ మాట్లాడుతూ.. "ఎన్నికల దృష్ట్యా తీసుకోవాల్సిన నిర్ణయాలపై చర్చించాం. హామీలు అమలు చేయని ప్రభుత్వంపై పోరాడాలని, భాజపాపై అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టాలని నిర్ణయించాం. ఏపీలో డబుల్ ఇంజిన్ సర్కార్ వచ్చేలా కార్యాచరణ రూపొందిస్తాం. భాజపాలో కొత్త నేతల చేరికలపై దృష్టి సారించాం. ఎన్నికల మేనిఫెస్టో కమిటీ ఏర్పాటు చేస్తాం. పొత్తుల అంశంపై సమావేశంలో చర్చించాం. అయితే, పొత్తుల అంశంపై మేం ఒక్కరమే తీసుకునే నిర్ణయం కాదు. మాతో పొత్తు పెట్టుకోవాలనుకొనే వారు కూడా స్పందించాలి. పొత్తు కోరేవారు అధిష్ఠానంతో మాట్లాడాలి. రాష్ట్రంలో భాజపా బలహీనంగా ఉంది. తెదేపాతో పొత్తులో కలిసి రావాలని జనసేన అధినేత పవన్ చెబితే సరిపోతుందా? పొత్తు కోరేవారు ముందుకు వస్తే సమస్య పరిష్కారం అవుతుంది" అని సత్యకుమార్ స్పష్టం చేశారు. భాజపా పదాధికారుల సమావేశం ముగిసిన తర్వాత జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్.. భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరితో భేటీ అయ్యారు.

## జొన్న పంటలు రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తాం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 06:

నంద్యాల మండలంలోని రైతు సోదరులు 2023- 24 రబి సీజన్లో వేసిన జొన్న పంటను రైతు భరోసా కేంద్రాలలో కొనుగోలు చేస్తున్నట్లు నంద్యాల మండల వ్యవసాయ శాఖ అధికారి ఇర్ల ప్రసాదా రావు తెలిపారు. శనివారం నాడు పుసులురు, మిట్నల గ్రామాల లో జొన్న పంట కొనుగోలు పై అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగింది. రైతులకు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రైతు సోదరులు 2023- 24 రబి సీజన్లో 4050 ఎకరాలలో జొన్న పంటను



సాగు చేశారని, సాగుచేసిన జొన్న పంటను సివిల్ సప్లయిస్ ఆధ్వర్యంలో రైతు భరోసా కేంద్రాలలో కనీస మద్దతు ధర ఒక క్వింటాలకి 3180 రూపాయలతో కొనుగోలు చేయడం జరుగుతుందని, రైతు సోదరులు తమ సాగు చేసిన జొన్నపంటను విక్రయించు కునేందుకు ముఖ్యంగా పంటను నమోదు చేసుకొని వేలిముద్ర వేసుకోవలసి ఉంటుందని, మండలంలోని సంబంధిత రైతు భరోసా కేంద్రాలలో ఈ ప్రక్రియ ప్రారంభమైనదని, ఈ అవకాశాన్ని మండలంలోని రైతు సోదరులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని, రైతు సోదరులు వేసిన జొన్న పంటను విక్రయించుకునేందుకు రైతులకు సంచులు, హమాలీ మరియు రవాణా ఖర్చులను కూడా ప్రభుత్వం అందజేస్తుంది. ఎఫ్.ఏ.క్యు నాణ్యతకు లోబడి పంటను కొనుగోలు చేయడం జరుగుతుందని నంద్యాల మండల వ్యవసాయ శాఖ అధికారి తెలిపారు.

## రా కదలి రా.. తెలుగుదేశం పిలుస్తోంది..

# ఆళ్లగడ్డకు పోదాం..!

**-జనవరి 9న లక్షలాదిగా తరలి రండి.**

**-సీనియర్ న్యాయవాది తెలుగుదేశం పార్టీ నాయకుడు తాతిరెడ్డి తులసిరెడ్డి పిలుపు.**

**"-రాక్షస పాలన అంతానికి ఆళ్లగడ్డలో జరగబోయే రా కదలిరా బహిరంగ సభకు లక్షలాదిగా తరలి రండి".**

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 06:

రాక్షస పాలనకు చరమగీతం పలుకుదాం, మంచి రోజులు రావాలంటే సైకో ప్రభుత్వాన్ని ఇంటికి పంపుదాం. మన రాష్ట్రంబాగుపడాలన్న ,అభివృద్ధి చెందాలన్నా ,సంక్షేమ పథకాలు అమలు కావాలన్నా ,రైతులు కర్షకులు సుఖంగా జీవించాలన్న, అన్ని సామాజిక వర్గాలకు అభివృద్ధి ఫలాలతోపాటు మేలు జరగాలన్న తెలుగుదేశం పార్టీ 2024లో అధికారంలోకి రావాలి. నంద్యాల పార్లమెంటు నియోజకవర్గంతో పాటు ఏడు మంది ఎమ్మెల్యేలను పార్లమెంటు సభ్యుని మనమందరం కష్టపడి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి. జాతీయ నాయకుడు నారా చంద్రబాబు నాయుడుముఖ్యమంత్రి కావాలి. నాలుగు దశాబ్దాలుగా ప్రజాభిమానం కొనసాగుతున్న పార్టీ తెలుగుదేశం పార్టీ కి బలం కార్యకర్తలు. అదేవిధంగా స్వర్గీయ నందమూరి తారక రామారావు సంచలనాత్మకమైనటువంటి రాజకీయ నినాదమైన తెలుగుదేశం పిలుస్తోంది రా కదలిరా ఈ ఒక్క నినాదం ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మట్టికరిపించింది. అదేవిధంగా ఆళ్లగడ్డ సభకు 9వ తేదీన లక్షలాదిగా తరలిపోదాం! జగన్ రెడ్డి రాక్షస పాలనకు అంతం పలుకుదాం!! జగన్ రెడ్డిని సొంత పార్టీ నేతలే విశ్వసించడం లేదు తెలుగుదేశం పార్టీలో చేరడానికి చాలామంది వైసిపి నేతలు రాష్ట్రవ్యాప్తంగా క్యూ కడుతున్నారు ఈ విషయాలన్నీ మనం రోజు ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా చూస్తూనే ఉన్నాం. అందుకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు అందరూ లక్షలాదిగా తరలి అళ్లగడ్డ సభకు పోయి జయప్రదం చేద్దాం.

బైండోవర్ కేసులంటే అందరికీ తెలుసు బైండోవర్ అంటే శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిని



తహసిల్దార్ ఎదుట హాజరు పరిచి ఒప్పందం కుదుర్చుకుంటారు. అవసరమైతే ఒకరి పూచికత్తు తీసుకొని బాండ్ పేపర్ రాయించుకుంటారు. బాండ్ పేపర్లో పేర్కొన్న జరిమానా చెల్లించకుంటే పూచికత్తు వారి నుంచి వసూలు చేసే వీలుంది. దీనినే బైండోవర్ చేయడం అంటారు కేవలం ఎన్నికల సమయంలోనే కాదు పండుగ సందర్భాలలో బైండోవర్ చేస్తుంటారు. అయితే ప్రతిపక్షాలను బెదిరించడానికి ప్రభుత్వ ఒత్తిడిలకు తలొగ్గి మన కార్యకర్తల పైన ఇలాంటివి చేస్తుంటారు. మన కార్యకర్తలు పోలీసులను ప్రశ్నించాలి, అధికార పార్టీ వారి పైన కూడా ఎన్ని బైండోవర్ కేసులు పెట్టారో చెప్పండి అని నిలదీయాలి. లేదంటే వారిపైన ప్రైవేట్ కేసులు కోర్టులో వేస్తామని ప్రశ్నించాలని పలువురు న్యాయవాదులు పిలుపునిచ్చారు. మన కార్యకర్తలను కాపాడడానికి న్యాయవాదులు ఎల్లవేళలా కార్యకర్తలకు నాయకులకు అండగా ఉంటారని తెలుగుదేశం పార్టీ నాయకుడు తాతిరెడ్డి తులసిరెడ్డి తన ఆఫీసులో తెలిపారు



# మురికి నీటితో నిండిన జగనన్న కాలనీ.

-బోరు లీకేజీ నీటి తో మురికి కూపాలుగా మారిన వైనం. -కస్తూరిబా స్కూలు డ్రైనేజీ కాలువతో దుర్గంధం.

- ప్రభుత్వ లక్ష్యసాధనలో పూర్తిగా విఫలమైన అధికార యంత్రాంగం.

ఆంధ్ర ప్రగతి బండి ఆత్మకూరు జనవరి 06:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేదవాడి ఇంటికల సహకారం చేయడానికి రాష్ట్రంలోని ప్రతి గ్రామపంచాయతీలో జగనన్న కాలనీలు ఏర్పాటు చేసి మౌలిక వసతులు ఏర్పాటుచేసి గృహ నిర్మాణాలు చేపట్టేలా చర్యలు చేపట్టింది. కానీ బండి ఆత్మకూర్ మండలంలో ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చుటలో అధికార యంత్రం పూర్తిగా విఫలమైంది అనడానికి నిదర్శనం బండి ఆత్మకూరులోనిజగనన్న కాలనీ.వివరాల్లోకి వెళితే మండల కేంద్రమైన బండి ఆత్మకూరు గ్రామంలో దాదాపు కొన్ని వందల మందికి జగనన్న కాలనీలో ఇల్లు కేటాయించారు. లబ్ధిదారులు కూడా కొంతమంది ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్నారు. కొంతమంది బేస్మెంట్ లెవల్ లో ఉన్నారు. అయితే ప్రస్తుతం రెండు నెలలుగా జగనన్న కాలనీలో ఉన్న బోరు లీకేజ్ కావడంతో నీరు మొత్తం జగనన్న కాలనీలో దాదాపు ఒక లైను మొత్తం మురికి కుంటలుగా మారిపోయాయి. దాదాపు రెండు అడుగుల లోతు నీటితో ఒక లైన్ మొత్తం



నీటిమమైపోయింది. అంతేకాకుండా జగనన్న కాలనీ కి సమీపంలో ఉన్న కస్తూరిబా పాఠశాల డ్రైనేజీ నీరు మొత్తం జగనన్న కాలనీలో ప్రవహించడం ద్వారా నీరు మొత్తం కాలనీ ప్రవహించడంతో దుర్గంధం వెదజల్లడంతో కాలనీవాసులు ముక్కలు మూసుకుంటున్నారు. జగనన్న కాలనీలో నీరు నిల్వ ఉండడంతో ఇంటి నిర్మాణాలు చేపట్టడానికి వీలు కావడంలేదని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని లబ్ధిదారులు అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకునే నాధుడే కరువయ్యారని ఇలా మురికి కూపాలుగా ఉంటే ఇల్లు ఏ విధంగా నిర్మించుకోవాలి కాపురాలు ఎలా చేయాలని అధికారులను ప్రశ్నిస్తున్నారు. అధికారులు అంతులేని నిర్లక్ష్యం ప్రజల పాలిట శాపంగా మారింది అనడానికి ఇది ఒక నిదర్శనం. ఈ జగనన్న కాలనీలో సరైన రోడ్లు లేకపోవడం లీకేజీ నీటితో రహదారులన్నీ బురదమయం కావడంతో ఇంటి నిర్మాణాలకు కావలసిన సామాగ్రిని తెచ్చుకోవడానికి లబ్ధిదారులు నానా అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా కస్తూరిబా పాఠశాల నుండి మరుగుదొడ్డి బాత్రూం నీటితో నిరంతరం ద్వారా మురికి నీరు జగనన్న కాలనీలోకి వస్తున్న అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా ఎందుకు పట్టించుకోవడంలేదని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. దుర్గంధం వెదజల్లే డ్రైనేజీ నీటితో కాలనీ మొత్తం మురికి కోపంగా తయారయింది. ప్రభుత్వ లక్ష్యాలను నెరవేరాల్సిన అధికారులు విఫలం కావడంతోనే ఇలాంటి సమస్యలు తలెత్తుతున్నాయని జగనన్న కాలనీ లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా నంద్యాల జిల్లా కలెక్టర్ ఈ విషయంపై దృష్టి సారించి నిర్లక్ష్యం చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని తమకున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.



# అంగన్వాడీలపై విశ్వ చట్టాన్ని ప్రయోగించడం దారుణం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 06:




అంగన్వాడీలపై ఎస్మా చట్టాన్ని ప్రయోగించడం దారుణం ప్రభుత్వ విధానాన్ని ఖండించిన ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వము ఎస్ మా చట్టం అంగన్వాడీల ఉద్యమం పైన అణిచి వేయుటకు జారీచేసిన రాష్ట్ర ప్రభుత్వము జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసిన కనీస పనికి కనీస వేతనం అనే నినాదంతో అంగన్వాడీ వర్కర్స్ గత కొన్ని రోజులుగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు వారికి కనీస భద్రత కల్పించాలని వైఎస్సార్సీపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 1975 లో ఆనాడు కాంగ్రెస్ పార్టీ అంగన్వాడీ వ్యవస్థను తీసుకొచ్చింది , ఈ ప్రభుత్వంలో అంగన్వాడీ కేంద్రాలను గానీ అందులో పనిచేసేటువంటి కార్యకర్తలు సంక్షేమం ఏరోజు కూడా ఆలోచన చేయలేదు , జగన్ మోహన్ రెడ్డి సచివాలయ ఉద్యోగులకు అంగన్వాడీ కేంద్రాలను అప్పచెప్పడం తక్షణమే అంగన్వాడీ కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నాం , లేనిచో బారి ఎత్తున ఉద్యమం చేపడతామని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్. చింతల మోహన్ రావు హెచ్చరించారు.

# చంద్రబాబు పర్యటన విజయవంతం చేయాలి.

-ఆళ్లగడ్డలో 9వ తేదీన రా కదలిరా బహిరంగ సభ.

భారీగా కదిలి రావాలని పిలుపు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 06:

“రా కదలి రా” తెలుగుదేశం పిలుస్తోంది కార్యక్రమంపై నంద్యాల నియోజకవర్గ అసెంబ్లీ ఇంచార్జ్, టిడిపి పోలీట్ బ్యూరో సభ్యుడు ఎన్ఎండి ఫారూఖ్ అధ్యక్షతన జరిగింది. క్లస్టర్ నియోజకవర్గంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, యూనిట్, బూత్ ఇంచార్జ్ లతో ఆళ్లగడ్డలో ఈనెల 9వ తేదీన జరిగే రా కదిలి రా కార్యక్రమంలో భాగంగా టిడిపి జాతీయ అధ్యక్షుడు శ్రీ నారా చంద్రబాబునాయుడు విచ్చేస్తున్న సందర్భంగా సభ విజయవంతం కోసం జన సమీకరణకు సన్నాహక సమావేశం జరిగింది. మాజీ విత్తనాభివృద్ధి శాఖ ఛైర్మన్ ఏవి సుబ్బారెడ్డి,దూదేకుల ఫెడరేషన్ మాజీ ఛైర్మన్ డాక్టర్ బాబాన్.రాష్ట్ర కార్యదర్శులు వెదుర్ల రామచంద్రరావు, నియోజకవర్గ పరిశీలకులు పోతురాజు రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఎమ్.డి ఫిరోజ్,తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుంటుపల్లి హరిబాబు తదితర ముఖ్య నాయకులతో కలిసి నేను ( ఏ వి ఆర్ ప్రసాద్ ) టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా సమావేశంలో పాల్గొని ప్రసంగించడం జరిగింది. ఫారుక్ మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక దుర్మార్గపు పాలన తరిమికొట్టాలని పిలుపునిచ్చారు.ఏ వి ఆర్ ప్రసాద్ మాట్లాడుతూ కనిగిరి లో జరిగిన మొదటి బహిరంగ సభకు తరలివచ్చిన ప్రజానీకానికి ధీటుగా ఆళ్లగడ్డలో జరిగే బహిరంగ సభకు జన సమీకరణ పకడ్బందీగా చేయాలని పిలుపునిస్తూ.. నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునివ్వడం జరిగింది.

# ఆకాశమే హద్దుగా ఆర్ జి యం పాఠశాలలో 9వ క్రీడా సంబరాలు







.ఆంధ్ర ప్రగతి పాణ్యం జనవరి 06:

నంద్యాల పట్టణ శివారులోని ఆర్.జి.యం. అంతర్జాతీయ పాఠశాలయందు 9 వ క్రీడా దినోత్సవం ఆకాశమే హద్దుగా జరిగింది. క్రీడా దినోత్సవం ముఖ్య అతిధి బ్యాట్మింటన్ క్రీడాకారుడు అర్జున అవార్డు గ్రహిత శ్రీ చేతన్ ఆనంద్ గారు చేతుల మీదుగా ఒలింపిక్ టార్చ్ తో ప్రారంభించడం జరిగింది.

ఒలింపిక్ టార్చ్ వెలిగించిన తర్వాత అక్షయ, మహిమ సాధన మరియు ఉజ్వల హౌస్ లు చేసిన మార్చ్ పాస్ట్, అలాగే విద్యార్థులలో సేవా దృక్పదం, విపత్తు నిర్వహణ కోసం రెడ్ క్రాస్ సంస్థ వారి శిక్షణతో చేసిన మార్చ్ పాస్ట్, ఎన్ సీసీబాయ్స్ వింగ్ ఆఫ్ కర్నూలు బెటాలియన్, మార్చ్ పాస్ట్ చేసారు ( వీటికి రెడ్ క్రాస్, ఎన్ సీసీ ప్రత్యేక తర్ఫీదు ఇస్తున్నాము), పాఠశాల విద్యార్థులను నాలుగు హౌసులుగా అక్షయ, మహిమ, సాధన మరియు ఉజ్వలగా విభజించి. ముందుగా వీరికి వారి వారి హౌసులతో పోటీ నిర్వహించి ఇతర హౌసులతో పోటీ నిర్వహణ జరిగింది. విద్యార్థులను వయస్సు అనుగుణంగా కబ్స్, సబ్ జూనియర్స్, జూనియర్స్ మరియు సీనియర్స్ అని నాలుగు కేటగిరీలుగా విభజించి దాదాపుగా 127 అథ్లెటిక్ ఈవెంట్స్ మరియు గేమ్స్ నిర్వహించడం జరిగింది.

పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి జి. గాయత్రి మాట్లాడుతూ తమ పాఠశాలలో చదువుతో పాటు క్రీడలకు కూడా సమ ప్రాధాన్యం కలిపించాలనే ఉద్దేశ్యంతో పాఠశాల సమయంలో 20 శాతం క్రీడలకు కేటాయించామన్నారు. విద్యార్థులలో క్రీడా స్ఫూర్తిని నింపుటకు, పోటీ తత్త్వం పెంచుటకు ప్రతి సంవత్సరం ఇలాంటి స్పోర్ట్స్ మీట్స్ నిర్వహిస్తున్నాం. మరియు నవంబర్ 2023 లో సి బి ఎస్ ఈ సౌత్ జోన్ క్లస్టర్ స్పోర్ట్స్ మీట్ లలో విద్యార్థినీ విద్యార్థులు వివిధ రాష్ట్రాలలో జరిగిన క్రీడా పోటీలకు హాజరై తమ ప్రతిభను చూపించారని తెలిపారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా “బ్యాట్మింటన్ క్రీడాకారుడు అర్జున అవార్డు గ్రహిత శ్రీ. చేతన్ ఆనంద్” మాట్లాడుతూ మనిషికి మానసిక ఆనందం, శారీరక దృఢత్వం కోసం క్రీడలు ఎంతగానో ఉపకరిస్తాయని, క్రీడాకారులకు ఉన్న ప్రత్యేకత ఏమిటంటే దేశానికి పేరు ప్రఖ్యాతలు తెచ్చుటలో ముందు స్థానంలో క్రీడాకారులు ఉంటారని. విద్యార్థుల్ని క్రీడా రంగంలో కృషి చేయాలని సూచించారు.

1. మీకు నచ్చిన దానిలో రాణించాలని, మొబైల్స్ తో, జాగ్రతగా వ్యవహరించాలని .

2. ప్రతి ఒక్కరు మంచి ఆహారంతో, ఆరోగ్యంతో ఉండాలంటే క్రీడలు చాల అవసరమని మంచి విద్యార్థులుగా విద్యాపరంగా, క్రీడాపరంగా ఎదగాలని తెలియజేశారు.

విద్యార్థులకు సూచనలు ఇచ్చారు.

ఈ కార్యక్రమములో పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ. యం. శివరామ్ గారు మాట్లాడుతూ దాదాపు గా 3 ఎకరాల క్రీడా స్థలంతో పాఠశాల ఉందని, అన్ని క్రీడలకు అనువైన సింథటిక్ కోర్ట్ లను రాబోయే సంవత్సరంలో నిర్మిస్తామని అలాగే విద్యాపరంగా జూనియర్ ఇంటర్ సీనియర్ ఇంటర్ వారికి మెరుగైన విద్యను అందించాలనే లక్ష్యంతో రాయలసీమలోనే మొట్ట మొదటి సారిగా రేసోనేన్స్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకొని రాబోయే సంవత్సరంలో ఈ సంస్థ ఆద్వర్యములో విద్యను అందించడం జరుగును.

1. దేశవ్యాప్తంగా ఉన్న గోప క్రీడా కారుల్లో చేతన్ ఆనంద్ ఒకరు. ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని.

2. రోజువారి దినచర్యలో మనం క్రీడలను అలవాటు చేసుకోవాలి. డాక్టర్లను దూరంచేసేది, క్రీడలను మాత్రమే అన్ని గ్రహించాలని హిత భోధ చేశారు.

3. క్రమశిక్షణ లేని చదువు వ్యర్థం అని క్రమశిక్షణతో, ఆటలతో ఆరోగ్యంగా మీరందరు ఎదగాలని అన్ని రంగాల్లో రాణించాలని హితభోద చేసారు.

తరువాత కార్యక్రమంగా ట్రాక్ ఈవెంట్స్, ఫీల్డ్ ఈవెంట్స్, గేమ్స్ లలో విజేతలకు ట్రోపిలు, మెడల్స్ ముఖ్య అతిధి చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. విద్యార్థినీ, విద్యార్థులు విస్తృతమైన ప్రదర్శన తో అలరించారు.

2023-24 సంవత్సరానికి గాను స్పోర్ట్స్ చాంపియన్ గా నిలిచిన హౌస్

ఈ కార్యక్రమంలో పాఠశాల బోధన, బోధనేతర బృందం పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# సావిత్రిబాయిపూలే ఫాతిమాషేక్ ల జయంతులను ప్రభుత్వాలే అధికారికంగా నిర్వహించాలి.

-పట్నం రాజేశ్వరి

ఆంధ్ర ప్రగతి కర్నూలు జనవరి 06:



చదువుల తల్లులు సావిత్రిబాయి పూలే ఫాతిమాషేక్ ల జయంతులను ప్రభుత్వాలే అధికారికంగా నిర్వహించాలని యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి డిమాండ్ చేశారు. ఏమ్మిగానురు పట్టణం నందు గల స్థానిక ఉర్దూ పాఠశాల లో యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక రాయలసీమ అధ్యక్షురాలు భారతమ్మ ఆధ్వర్యంలో జరిగిన సావిత్రిబాయి పూలే ఫాతిమాషేక్ ల జయంతి వారోత్సవాల సభలో ముఖ్య అతిథులుగా పట్నం రాజేశ్వరి, నంది విజయలక్ష్మి,మల్లెల అల్ఫ్రెడ్ రాజు, స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు కోటప్ప,ఖదీర్, పిడిఎస్యు రవి కుమార్ , అజిత్, హనీఫ్ ,బిసి సంఘం నాయకులు రామచంద్ర లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పట్నం.రాజేశ్వరి మాట్లాడుతూ దేశంలో నేడు మహిళలు అన్ని రంగాల్లో ప్రవేశించి అభివృద్ధి చెందుతూ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతున్నామంటే అందుకు కారణం చదువు. ఆ చదువును మనకు అందించిన తల్లులు సావిత్రిబాయి పూలే ఫాతిమాషేక్ లే అన్న విషయం మర్చిపోవద్దని, వారికి మనం రుణపడి ఉన్నామని ఆమె అన్నారు. మతఛాందసవాదుల దాడులను ఎదుర్కొని మహిళల విద్య కోసం, వితంతు పునర్వివాహాల కోసం నిరంతరం తపిస్తూ, మూఢనమ్మకాలను వ్యతిరేకిస్తూ మహిళల చదువు కోసం మహిళల ఆత్మగౌరవం హక్కుల కోసం నిరంతరం శ్రమించి తమ జీవితాలనే పణంగా పెట్టి పోరాడిన చదువుల తల్లులు సావిత్రిబాయి పూలే ఫాతిమాషేక్ ల విగ్రహాలను ప్రతి జిల్లా కేంద్రంలో మరియు పాఠశాలల్లో ఏర్పాటు చేయాలని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక టీమ్ సభ్యులు హుస్సేన్ బీ, ఖాసింబీ, దస్తగిరమ్మ,ఈరమ్మ,రేవతి,ఎర్రకోట లక్ష్మీ,రంగమ్మ,మరియమ్మ,అమీనా బి,ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.